## పాఠము -44

# అల్లాహ్ కోరినది మరియు మీరు కోరినది అని పలుకుట షిర్కే

హజరత్ ఖుతైబ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించారు:

ఒక యూదుడు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం దగ్గరకు వచ్చి ఈ విధముగా పలికెను: "మీరు (ముస్లింలు) అల్లాహ్‌తో షిర్క్‌కు పాల్పడు తున్నారు. అదెలాగంటే ఈ విధముగా పలుకుతారు" అల్లాహ్ కోరినది మరియు మీరు కోరినది, ఇంకా కాబా గృహము ప్రమాణము అని, దానికి జవాబుగా ప్రవక్త (సఅసం) ఈ విధముగా ఆజ్ఞాపించెను: "ప్రమాణము చేయదలచిన వారు కాబా గృహ ప్రమాణము చేయకండి. కాబా గృహము యొక్క ప్రభువు పేరిట ప్రమాణము చేయండి. "అల్లాహ్ కోరినది మరియు మీరు కోరునది అని పలక వద్దు. "అల్లాహ్ కోరునది ఆ తరువాత మీరు కోరునది అని పలకండి." (దీనిని నసాయి సహీ సనద్‌తో పొందు పరచెను)

నసాయిలో హజరత్ ఇబ్నె అబ్బాస్ (రజి అల్లాహు అన్హుమా) ఉల్లేఖనం ఈ విధముగా ఉన్నది: ఒక వ్యక్తి ప్రవక్తకు ఈ విధముగా చెప్పెను: "అల్లాహ్ కోరునది మరియు మీరు కోరునది." అప్పుడు ప్రవక్త ఇలా పలికిరి. "ఏమిటి నీవు నన్ను అల్లాహ్‌కు సమానంగా చేసితివా? ఈ విధముగా పలుకు, ఒక్కడైన అల్లాహ్ కోరినది" అని.

హజరత్ ఆయిషా (రజి అల్లాహు అన్హా) సవతి సోదరుడు హజరత్ తుఫైల్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించారు: "నేను నా కలలో యూదుల సమూహంలో పోవుచున్నట్లు చూశాను. నేను వారితో ఇలా అన్నాను. మీరు గనుక హజరత్ ఉజైర్ (అలైహిస్సలాం)ని అల్లాహ్ కుమారుడని పలకనిచో మీరు చాలా మంచివారు. అప్పుడు వారు ఇలా అన్నారు: 'మీరు కూడా మంచి వాళ్ళే అయి ఉండేవారు. మీరు అల్లాహ్ మరియు ముహమ్మద్ (స) కోరునది" అని పలకనిచో." తరువాత క్రైస్తవుల గుంపు పోవుచుండగా నేను ఈ విధముగా పలికితిని, "మీరు మంచివారు అయి ఉండే వారు, మసీహ్ (అలైహిస్సలాం)ని

అల్లాహ్ కుమారుడని పలకనిచో." అప్పుడు వారు "మీరు కూడా మంచి వాళ్ళేకాని మీరు అల్లాహ్ అనుకున్నది మరియు ప్రవక్త అనుకున్నది అని పలకనిచో." ఉదయం నేను ఈ కలను కొంతమందికి తెలిపి తరువాత ప్రవక్త వద్దకు పోయి తెలిపాను. అప్పుడు ప్రవక్త నీవు ఈ కలను ఎవరికైనా తెలిపావా? అని ప్రశ్నించారు. నేను తెలిపానన్నాను. అప్పుడు ప్రవక్త (సఅసం) లేచి, అల్లాహ్‌ను స్తుతించి, ఈ విధముగా ప్రబోధించిరి: "జుబైర్ చూసిన కల మీకు తెలిపెను. మీరు ఒక వాక్యం పలుకుచున్నారు. నేను మిమ్ములను ముందుగానే నివారించి ఉండవలసినది. ఎప్పుడూ మీరు అల్లాహ్ అనుకున్నది మరియు ప్రవక్త అనుకున్నది అని పలకవద్దు. కాని, ఒక్క అల్లాహ్ అనుకున్నది అని పలకండి."

1. యూదులకు 'షిర్కె అస్గర్' గురించి కూడా తెలుసును.
2. మానవుడు తన ఇష్టానుసారంగా విషయాలను అర్థము చేసు కొనుటకు ప్రయత్నించును.
3. ఒక వ్యక్తి ప్రవక్త (స)వద్ద "అల్లాహ్ ఇష్టం మరియు మీ యొక్క ఇష్టం" అని పలికినప్పుడు-ప్రవక్త అతనిని "నీవు నన్ను అల్లాహ్‌కు సమానం చేస్తు న్నావా?" అని పలికిరి. ఇటువంటప్పుడు ఎవరైనా "ఓ ప్రవక్తా నీవు తప్ప నాకు శరణు ఇచ్చేవారు ఎవరూ లేరు" అను పలుకువారు ముష్రిక్కులు అగుటలో ఎటువంటి సందేహం లేదు.
4. అల్లాహ్ ఇష్టం మరియు నీ ఇష్టం అనుట 'షిర్కె అక్బర్' కాదు. లేనిచో ప్రవక్త (సఅసం)ముందే నివారించి యుండేవారు.
5. మంచి కల కూడా అల్లాహ్ సూచన.
6. మంచి కల ఒక్కొక్కసారి చట్టములను ప్రతిబింబించును.